

ప్రజా న్యూస్

— నెటవర్క్ —

నిజం.. సమాజం.. ప్రజా కోసం.. || తెలుగు దినపత్రిక



తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 144,చీఫ్ ఎడిటర్ : వి.శివ కృష్ణ, వెల : 02,శనివారం , తేదీ : 26-09-2026

శ్రీ సత్యసాయి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రాధాన్యం



శ్రీ సత్యసాయి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి సవిత అన్నారు.

కార్ల పరిశ్రమ దగ్గర నుంచి గగన తలంలో ఎగిరే విమానాల పరిశ్రమలు సత్యసాయి జిల్లాకి రావడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టమని చెప్పుకొచ్చారు.

శ్రీ సత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 25: శ్రీ సత్యసాయి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి అన్నారు. కార్ల పరిశ్రమ దగ్గర నుంచి గగన తలంలో ఎగిరే విమానాల పరిశ్రమలు సత్యసాయి జిల్లాకి రావడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టమని చెప్పుకొచ్చారు. ఈరోజు(శుక్రవారం)జిల్లాలోని మిగతా..2లో

తెలంగాణలో ముగిసిన నైరుతి సీజన్ వర్షాలు..రేపటి నుంచి దంచికొట్టనున్న ఎండలు!



తెలంగాణలో వాతావరణం మారిపోనుంది. రాష్ట్రంలో తీవ్ర వాయుగుండం ప్రభావం పూర్తిగా ముగిసిందని, ఈ సీజన్‌కు సంబంధించి నైరుతి రుతుపవనాల ప్రధాన వర్షాలు దాదాపుగా ముగిసినట్లేనని ప్రముఖ వాతావరణ నిపుణుడు 'తెలంగాణ వెదర్‌మ్యాన్' తన తాజా ట్వీట్‌లో వెల్లడించారు.

సెప్టెంబర్ 26 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు గణనీయంగా తగ్గిపోయి, పొడి వాతావరణంతో పాటు తీవ్రమైన ఉక్కపోత మొదలవుతుందని స్పష్టం చేశారు. అక్కడక్కడా చెదురుమదురు జల్లులు మినహా చాలా ప్రాంతాల్లో పొడి వాతావరణమే కొనసాగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 2 వరకు తెలంగాణ అంతటా ఎండల తీవ్రత పెరిగే అవకాశముంది. మిగతా..2లో

కేసీఆర్ భూములపై విచారణకు ప్రత్యేక కమిటీ - 16 అంశాలతో జాబితా



- రాష్ట్రంలో భూ అక్రమాలు గుట్టు విప్పేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది.
- దీనిలో 16 అంశాలతో జాబితాను రూపొందించింది.
- మాజీ సీఎం కేసీఆర్ ఇతర నేతల భూముల వివరాలను విచారణాంశాల్లో చేర్చింది.

హైదరాబాద్: భూ అక్రమాలు, ఆక్రమణల గుట్టు విప్పేందుకు శాసనసభ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన మేరకు ప్రభుత్వం ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. దీనికోసం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 16 అంశాలపై విచారణ చేయాలని నిర్ణయించింది. మాజీ సీఎం కేసీఆర్ , మాజీ మంత్రులు, కేటీఆర్, హరీశ్ రావులతోపాటు వారి కుటుంబసభ్యులు, ఇంకొందరు బీఆర్ఎస్ నేతలకు సంబంధించి

గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ మహాగణపతి...

ప్రశాంతంగా ముగిసిన నిమజ్జనం

- హుస్సేన్‌సాగర్‌లో ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం పూర్తి
- 69 అడుగుల పంచముఖ గణపతిగా దర్శనమిచ్చిన విగ్రహం
- క్రేన్ నంబర్ 4 వద్ద మధ్యాహ్నం 2.15 గంటలకు నిమజ్జనం
- పటిష్ఠ బందోబస్తు నడుమ ప్రశాంతంగా ముగిసిన వేడుక



హైదరాబాద్: హైదరాబాద్‌లోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జన వేడుకలు శుక్రవారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఏడాది 69 అడుగుల ఎత్తుతో 'పంచముఖ సంకటహర మహాగణపతి'గా భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారి విగ్రహాన్ని వేలాది మంది భక్తుల జయజయధ్వానాల మధ్య హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేశారు. ఉదయం 9.30 గంటలకు ఖైరతాబాద్ నుంచి మహాగణపతి శోభాయాత్ర వైభవంగా ప్రారంభమైంది. యాత్ర ప్రారంభంలో దానం నాగేందర్ గణనాథుడి ఎదుట డ్యాన్స్ చేసి అందరిలో ఉత్సాహాన్ని నింపారు. 'గణపతి బప్పా మోరియా' అంటూ భక్తులు చేసిన నినాదాలతో పరిసర ప్రాంతాలన్నీ మార్మోగాయి. ఈ శోభాయాత్ర సెన్సేషన్ థియేటర్, రాజ్‌దూత్ చౌరస్తా, టెలిఫోన్ భవన్, ఇక్బాల్ మినార్, తెలంగాణ తల్లి చౌరస్తా మీదుగా ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకుంది. మిగతా..2లో

ఓట్ల తొలగింపుపై బీజేపీ కుట్ర..

మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు



- అర్హులైన ఓటర్లకూ నోటీసులిస్తున్నారని విమర్శ
- గతంలో పలుమార్లు ఓటు వేసిన వారినీ ఇబ్బంది పెడుతున్నారని ఆరోపణ
- సీఈసీ పదవి నుంచి జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాలని డిమాండ్
- అర్హులందరికీ ఓటు హక్కు ఉండాలన్న మహేశ్ గౌడ్

హైదరాబాద్: అర్హులైన ఓటర్ల పేర్లను తొలగిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. పౌరులకు నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. నిజామాబాద్‌లో గణేశ్ నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ డిమాండ్ చేసినట్టుగా ఎన్నికల సంఘం ప్రధాన అధికారి వెంటనే పదవి నుంచి తప్పుకోవాలని అన్నారు. లేకపోతే వారిని ప్రభుత్వం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో మిగతా..2లో

బీజేపీ సాకులు చెప్పడం ఆపేయాలి 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించారు



- ఎస్ ఐఆర్ వివాదంపై బీజేపీ సాకులు చెప్పడం ఆపేయాలి: ప్రియాంక గాంధీ

ఢిల్లి :ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐఆర్) ప్రక్రియపై వివాదం చెలరేగిన నేపథ్యంలో, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ శుక్రవారం బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎస్ ఐఆర్ చేపట్టి దేశంలో 13 కోట్ల మంది పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారని ఆమె ఆరోపించారు. తన సోదరుడు రాహుల్ గాంధీ ఇందుకు సంబంధించిన ఆధారాలను ప్రజలందరికీ అందుబాటులో ఉంచారని అన్నారు. ఈ విషయంపై అధికార బీజేపీ ఇచ్చిన వివరణలను ఆమె తోసిపుచ్చారు. ఈ సమస్యను కేవలం ఒక రాజకీయ ఆరోపణగా కొట్టిపారేయలేమని

మేక్ ఇన్ ఇండియాతో మార్పు స్పష్టంగా ఉంది' ప్రధాని మోదీ పోస్ట్- కాంగ్రెస్ పార్టీ కౌంటర్

- 2014లో మొదలైన మేక్ ఇన్ ఇండియాకు 12 ఏళ్లు- తయారీ, పెట్టుబడులు, ఎగుమతుల్లో మార్పు కనిపిస్తోందన్న ప్రధాని మోదీ
- ఆశించిన స్థాయిలో ప్రైవేట్ పెట్టుబడులు, ఉద్యోగాల పెరుగుదల లేదన్న కాంగ్రెస్



ఢిల్లి : భారత్‌ను ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చాలనే లక్ష్యంతో ప్రారంభమైన మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ తాజాగా సోషల్ మీడియాలో ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. 12 ఏళ్ల తర్వాత వివిధ రంగాల్లో వచ్చిన మార్పులను ఆయన తన పోస్ట్ లో ప్రస్తావించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ స్పందిస్తూ, భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

'వివిధ రంగాల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది'

అయితే 2014 సెప్టెంబర్ 25న ప్రధాని నరేంద్ర మోదీ మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించారు. మిగతా..2లో

బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్‌కు

నిద్ర పట్టనివ్వడం లేదు

- అంతర్జాతీయ ట్రేడ్ షో నాల్గో ఎడిషన్ కార్యక్రమంలో ప్రసంగించిన అమిత్ షా
- బీజేపీ ప్రభుత్వ హయాంలో యూపీలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని వ్యాఖ్య
- బ్రహ్మోస్ క్షిపణుల ధాటికి పాకిస్థాన్ మొకరిల్లాల్సి వచ్చిందన్న షా



ఢిల్లి: బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్‌కు నిద్ర పట్టనివ్వటం లేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా బ్రహ్మోస్ క్షిపణుల ధాటికి భారత్ ముందు పాకిస్థాన్ మొకరిల్లాల్సి వచ్చిందన్నారు. శుక్రవారం, అంతర్జాతీయ ట్రేడ్ షో నాల్గో ఎడిషన్‌ను కేంద్ర హోం మంత్రి గ్రేటర్ నొయిడాలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో రక్షణ ఉత్పత్తుల తయారీ భారీగా పెరిగిందని మిగతా..2లో

నవంబర్ 1 నుంచి ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు.. 37 లక్షల టన్నుల సేకరణ లక్ష్యం



- విజయవాడలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో వర్క్‌షాప్
- రాష్ట్ర వ్యాప్తంగా 2,619 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్న నాదెండ్ల
- ధాన్యం తరలించేందుకు 31 వేల వాహనాలను అందుబాటులో ఉంచనున్నట్టు వెల్లడి

అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని నవంబర్ 1న ప్రారంభించనున్నట్లు

అహ్మదాబాద్ లో మంత్రి లోకేశ్ పెట్టుబడుల వేట

వివిధ సంస్థల ప్రతినిధులతో వరుస భేటీలు

- గుజరాత్‌లోని అహ్మదాబాద్ లో మంత్రి లోకేశ్ పెట్టుబడుల వేట కొనసాగిస్తున్నారు.
- పెట్టుబడుల అవకాశాలపై ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఆయా సంస్థల ప్రతినిధులు హామీ ఇవ్వడంతో
- అహ్మదాబాద్ వేదికగా పారిశ్రామిక భాగస్వామ్యాలకు కొత్త బాట పడింది.
- గుజరాత్‌లోని అహ్మదాబాద్ లో మంత్రి లోకేశ్ పెట్టుబడుల వేట గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో మంత్రి లోకేశ్ పెట్టుబడుల వేట

అమరావతి: : గుజరాత్‌లోని అహ్మదాబాద్ లో మంత్రి లోకేశ్ పెట్టుబడుల వేట కొనసాగిస్తున్నారు.



అందులో భాగంగా పలువురు పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు. క్లీన్ ఎనర్జీ నుంచి ఫార్మా, ఇండస్ట్రియల్ పార్కులు, ఎడిబుల్ ఆయిల్స్, టైర్ల తయారీ వరకు ఏపీని కొత్త పెట్టుబడుల హబ్‌గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మంత్రి లోకేశ్ ప్రతిపాదించారు. టొరెంట్, వెల్‌స్పన్, గోకుల్ ఆగ్రోస్, చిరిపాల్ గ్రూపులతో జరిగిన వరుస భేటీల్లో భారీ విస్తరణలకు రాష్ట్రాన్ని ఎంచుకోవాలని ఆహ్వానించారు. పెట్టుబడుల అవకాశాలపై ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఆయా సంస్థల ప్రతినిధులు హామీ ఇవ్వడంతో అహ్మదాబాద్ వేదికగా పారిశ్రామిక భాగస్వామ్యాలకు కొత్త బాట పడింది. అహ్మదాబాద్ పర్యటనలో భాగంగా మంత్రి నారా లోకేశ్ వివిధ సంస్థల ప్రతినిధులతో వరుస భేటీలు నిర్వహిస్తూ సుడిగాలి పర్యటన చేపట్టారు. టోరెంట్ గ్రూప్ చైర్మన్ సమీర్ మెహతా, డైరెక్టర్లు షాన్ మెహతా, జిగీష్ మెహతాలతో జరిగిన చర్చల్లో ఫార్మా రంగంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. వైజాగ్ ప్లాంట్ బ్యాక్‌వర్డ్ ఇంటిగ్రేషన్‌లో భాగంగా ఏపీఐలు, అధునాతన ఇంటర్మీడియట్ల తయారీ సామర్థ్యాలను విస్తరించే అవకాశాలను పరిశీలించాలని కోరారు. పారిశ్రామిక, వాణిజ్య వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సౌర, పవన, హైబ్రిడ్ విద్యుత్ మిగతా..2లో

ఏపీలో వర్ష బీభత్సం.. అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు

- తీవ్ర వాయుగుండం వల్ల రాష్ట్రంలో పంట నష్టంపై తక్షణ అంచనాకు ఆదేశం
- పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని అధికారులకు సూచన
- ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో మంత్రి అచ్చెన్నాయుడు టెలీకాన్ఫరెన్స్
- పొలాల్లోని నీటిని తొలగిస్తూనే, భవిష్యత్తు కోసం నిల్వ చేయాలని దిశానిర్దేశం



- రైతులకు సాంకేతిక సలహాలు అందించి అండగా నిలవాలని స్పష్టం

అమరావతి : తీవ్ర వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలుల వల్ల జరిగిన పంట నష్టాన్ని తక్షణమే అంచనా వేయాలని అధికారులను ఆదేశించినట్టు ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. దెబ్బతిన్న రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని స్పష్టం చేసినట్టు ఆయన వెల్లడించారు. క్షేత్రస్థాయిలో రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

ఏపీలో వర్ష బీభత్సం.. అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు

తలెత్తకుండా సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు ఆయన ఉన్నతాధికారులతో శుక్రవారం ప్రత్యేక టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బూడిది రాజశేఖర్, ఇతర ఉన్నతాధికారులతో పాటు పార్వతీపురం మన్యం, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లతో మాట్లాడారు. వ్యవసాయ, ఉద్యాన పంటలకు జరిగిన నష్టంపై వెంటనే క్షేత్రస్థాయి సర్వే ప్రారంభించి, వివరాల నమోదును వేగవంతం చేయాలని ఆదేశించారు. పొలాల్లో నిలిచిన నీటిని తొలగించడం, అధిక తేమ వల్ల పంటలు దెబ్బతినకుండా రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు అందించి, వారిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల రాకపోకలకు ఆటంకం కలగకుండా దెబ్బతిన్న ముఖ్యమైన రహదారులకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను సమీక్షించాలని స్పష్టం చేశారు. అదే సమయంలో, ప్రస్తుతం కురుస్తున్న వర్షపు నీటిని సాధ్యమైనంత మేర సంరక్షించుకోవాలని మంత్రి సూచించారు. పంటలకు హాని కలిగించే చోట నీటిని తొలగిస్తూనే, చెరువులు, జలాశయాలు, ఇతర నీటి వనరుల్లో నీటిని నిల్వ చేసి భవిష్యత్తు సాగు, తాగునీటి అవసరాలకు వినియోగించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య శాఖలు సమన్వయంతో పనిచేస్తూ రైతులకు, ప్రజలకు నిరంతర సహాయం అందించాలని అచ్చెన్నాయుడు ఆదేశించారు.

నవంబర్ 1 నుంచి ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు.. 37 లక్షల టన్నుల సేకరణ లక్ష్యం

పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడలో పౌరసరఫరాల శాఖ నిర్వహించిన వర్క్‌షాప్‌లో మాట్లాడిన ఆయన, రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు, రవాణా, మిల్లింగ్ ప్రక్రియకు సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,619 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. సేకరణ ప్రక్రియ కోసం 24 వేల మంది సిబ్బందిని నియమించగా, కల్లాల నుంచి మిల్లులకు ధాన్యం తరలించేందుకు 31 వేల వాహనాలను అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడించారు. ఈసారి రైతులకు రవాణా ఖర్చులు కూడా చెల్లించేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు.ఎల్‌నినో ప్రభావం కారణంగా పంట దిగుబడులు, తద్వారా ధాన్యం సేకరణ అంచనాలు తగ్గినట్లు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. అయినప్పటికీ, రైతుల వద్ద ధాన్యం నిల్వ ఉండకుండా సకాలంలో కొనుగోలు చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రవాణా, గోనె సంచుల సరఫరా, మిల్లుల సామర్థ్యం, చెల్లింపుల ప్రక్రియ వంటి అంశాల్లో పౌరసరఫరాల శాఖతో పాటు ఇతర ప్రభుత్వ విభాగాలను భాగస్వామ్యం చేసేందుకే ఈ వర్క్‌షాప్ నిర్వహించినట్లు తెలిపారు. రైతుల నుంచి ధాన్యం సేకరించిన తర్వాత చెల్లింపులు ఆలస్యం కాకుండా ముందస్తు కార్యాచరణ అమలు చేయాలని చెప్పారు.

శ్రీ సత్యసాయి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రాధాన్యం

కొత్తచెరువులో నూతన జడ్పీ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం చొరవతోనే జిల్లాకు పరిశ్రమలు వెల్లువెత్తున్నాయన్నారు. సత్యసాయి జిల్లాకు తాగునీరు, సాగునీరు అందించిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావు, సీఎం చంద్రబాబు దే అని మంత్రి సవిత కొనియాడారు. శ్రీ సత్యసాయి జిల్లా జడ్పీ చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంటామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని జడ్పీటీసీ స్థానాలను గెలుస్తామన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో టీడీపీ విజయమే లక్ష్యమని చెప్పుకొచ్చారు. టీడీపీ శ్రేణులు సమష్టిగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు.

గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ మహాగణపతి... ప్రశాంతంగా ముగిసిన నిమజ్జనం

ఎన్టీఆర్ మార్గ్‌లో ఏర్పాటు చేసిన క్రేన్ నంబర్ 4 వద్దకు విగ్రహాన్ని చేర్చిన అనంతరం, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 2.15 గంటలకు భారీ క్రేన్ల సహాయంతో విగ్రహాన్ని సాగరంలో నిమజ్జనం చేశారు. తమ ఆరాధ్య దైవమైన గణనాథుడికి భక్తులు అశ్రునయనాలతో ఘనంగా వీడ్కోలు పలికారు. పోలీసు యంత్రాంగం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిమజ్జన ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది.

ఓట్ల తొలగింపుపై బీజేపీ కుట్ర.. మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు

పుట్టిన పౌరులకు, గతంలో పలుమార్లు ఓటు వేసిన వారికి కూడా నోటీసులు ఇస్తూ ఇబ్బంది పెడుతున్నారని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా చూడాలని అన్నారు. నిజామాబాద్‌లో గణేశ్ నిమజ్జనం అతిపెద్ద పండుగల్లో ఒకటని మహేశ్ కుమార్ చెప్పారు. గణనాథుడిని సాగనంపుతూ రాష్ట్రం వ్యవసాయం, ఆరోగ్యం, విద్య సహా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని కోరుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిగా అందాలని ఆకాంక్షించారు. మరోసారి ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్‌కు ఉండాలని కోరుకున్నామని చెప్పారు.

తెలంగాణలో ముగిసిన నైరుతి సీజన్ వర్షాలు.. రేపటి నుంచి దంచికొట్టనున్న ఎండలు!

ఈ రోజుల్లో రాష్ట్రంలోని మెజారిటీ ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు 34 నుంచి 36 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ నివేదిక హెచ్చరించింది. అక్టోబర్ మొదటి వారంలో మళ్లీ కాస్త ఉపశమనం లభించవచ్చని తెలిపారు. ఈశాన్య రుతుపవనాలకు ముందు వీచే తూర్పు గాలుల ప్రభావం వల్ల అక్టోబర్ 3 నుంచి 10వ తేదీ మధ్య దక్షిణ తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెదర్‌మ్యాన్ అంచనా వేశారు. అయితే ఉత్తర తెలంగాణ జిల్లాల్లో మాత్రం ఈ ఏడాదికి ప్రధాన రుతుపవన వర్షాల కాలం సెప్టెంబర్ 26తో ముగిసినట్లేనని, ఆ ప్రాంతాల్లో ఇకపై సాధారణ పొడి వాతావరణమే ఎక్కువగా ఉంటుందని స్పష్టం చేశారు.

ఐరాస పట్ల వారికి నిజమైన శ్రద్ధలేదు కేవలం దానిని వాడుకుంటున్నారు: జైశంకర్

ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు వ్యతిరేకించే వారికి దాని పట్ల నిజమైన శ్రద్ధలేదు

కేవలం వారు దానిని వాడుకుంటున్నారు- భారత విదేశాంగ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు చేయకపోవడం వల్ల అంతర్జాతీయ సమాజంలో అసహనం పెరుగుతోందని భారత విదేశాంగ మంత్రి ఎస్ . జైశంకర్ అన్నారు. సంస్కరణలను వ్యతిరేకించేవారు ఐరాసను కేవలం వాడుకుంటున్నారని, దాని పట్ల వారికి ఏమాత్రం శ్రద్ధలేదని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. న్యూయార్క్ లో ఏటా జరిగే ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశం చర్చకు వస్తుందని, అయితే ప్రస్తుతం ఆ డిమాండ్ మరింత బలపడుతోందని ఆయన స్పష్టం చేశారు. ఐరాస సాధారణ సభ 81వ సమావేశాల సందర్భంగా అబర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ , రిలయన్స్ ఫౌండేషన్ , భారత్ లోని యూఎన్ కార్యాలయం, ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి బృందం- సంయుక్తంగా ఓ మంత్రుల స్థాయి సమావేశం నిర్వహించాయి. ఈ సమావేశంలో పాల్గొన్న జైశంకర్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. "ఐరాస సంస్కరణల విషయంలో మనం నిజాయితీగా ఉంటే, కచ్చితంగా ఒక నిర్దిష్ట ముసాయిదా (టెక్స్ట్) ఆధారంగా చర్చలు జరపాలి. అలా చేయకపోతే అది చర్చ అనిపించుకోదు. కేవలం కాలపాయన మాత్రమే అవుతుంది. వాస్తవానికి నేటి యూఎన్ చాలా భిన్నంగా ఉండాలి. వాస్తవ ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా మరింత మారాలి. అంతర్జాతీయ సమాజం ఈ సంస్కరణలనే కోరుతోంది. ఇది ఐక్యరాజ్యసమితికి వ్యతిరేకించడం కాదు. నిజానికి దాని పట్ల శ్రద్ధ ఉన్న వారే దానిని సంస్కరించాలని కోరుకుంటారు. సంస్కరణలను వ్యతిరేకించేవారికి ఐరాస పట్ల నిజమైన శ్రద్ధలేదు. వారు దానిని కేవలం వాడుకుంటున్నారు" అని జైశంకర్ పేర్కొన్నారు.

అలా అయితే సంస్కరణలు చేయలేం!

ప్రస్తుత పరిస్థితుల్లో అందరి ఏకాభిప్రాయంతో ఐరాసలో సంస్కరణలు చేయడం సాధ్యం కాదని జైశంకర్ తేల్చిచెప్పారు. "ప్రజాస్వామ్యంలో మనం ఓటింగ్ జరిపి, మెజారిటీ ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటాం. ఎందుకంటే భిన్నమైన అభిప్రాయాలు ఉన్నవారు ఉంటారు. ప్రతి ఒక్కరికీ తమ అభిప్రాయాలు వెల్లడించే హక్కు ఉండాలి. ఆ తర్వాత ఓటింగ్ ద్వారా నిర్ణయం తీసుకోవాలి. అలాగే ఐరాసలో సంస్కరణల కోసం ఒక ముసాయిదా తప్పనిసరిగా ఉండాలి. దానిపై అందరి అభిప్రాయాలు సేకరించాలి. తద్వారా ప్రజాస్వామ్యబద్ధమైన పరిష్కారాన్ని కనుగొనాలి" అని ఆయన స్పష్టం చేశారు.

పరస్పర సహకారం పెరుగుతోంది!

ప్రస్తుతం గ్లోబల్ సౌత్ దేశాల మధ్య పరస్పర సహకారం, పంచుకునే ధోరణి గణనీయంగా పెరిగిందని జైశంకర్ పేర్కొన్నారు. "ప్రస్తుతం చాలా దేశాలు ఒకదానితో ఒకటి మాట్లాడడానికి, కలిసి మరిన్ని పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇది చాలా మంచి పరిణామం. ఎందుకంటే ఇది పాతకాలపు పరస్పర ఆధారిత సంబంధాలను తొలగిస్తుంది. ప్రపంచం మరింత ప్రజాస్వామ్యయుతంగా మారుతుంది" అని జైశంకర్ అన్నారు.

ఐరాస సెక్రటరీ జనరల్ గా ఓ మహిళ?

తదుపరి ఐరాస సెక్రటరీ జనరల్ ఎంపిక విషయం గురించి కూడా జైశంకర్ మాట్లాడారు. ఓ మహిళను యూఎన్ సెక్రటరీ జనరల్ గా నియమించాలనే ఆలోచన కింది స్థాయి నుంచి వచ్చిందని, ఇది పై స్థాయి నుంచి రుద్దబడలేదని ఆయన స్పష్టం చేశారు. , ఐరాస సాధారణ సభలో జరిగిన ఉన్నత స్థాయి చర్చల సందర్భంగా ప్రపంచ నాయకులు ఓ పిలుపునిచ్చారు.

అహ్మదాబాద్ లో మంత్రి లోకేశ్ పెట్టుబడుల వేట వివిధ సంస్థల ప్రతినిధులతో వరుస భేటీలు

మొదటి పేజి తరువాయి

ప్రాజెక్టులకు కూడా ఏపీ అవకాశాలను వివరించారు. ఎనర్జీ స్టోరేజ్, గ్రీన్ మాలిక్యూల్స్ రంగాల్లో టొరెంట్ పవర్ విస్తరణ ప్రణాళికలకు అనుగుణంగా పంప్డ్ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను రాష్ట్రంలో చేపట్టాలని సూచించారు. కంపెనీ విస్తరణ ప్రణాళికలను సమీర్ మెహతా లోకేశ్ కు వివరించారు. 2030 నాటికి 10 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని చేరుకోవడమే లక్ష్యమని ఏపీ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను పరిశీలిస్తామని టొరెంట్ సమీర్ మెహతా వెల్లడించారు. కాకినాడలో బహుముఖ పారిశ్రామిక పార్కు : వెల్‌స్పన్ గ్రూప్ సీఈఓ నితిన్ జైన్‌తో చర్చల్లో కాకినాడలో బహుముఖ పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు లోకేశ్ ప్రతిపాదన పెట్టారు. టెక్స్‌టైల్స్, లాజిస్టిక్స్, డీఐ పైపుల తయారీ, పైపు కోటింగ్, గ్రీన్ అమోనియా యూనిట్లను ఒకే వేదికపై ఏర్పాటు చేసేలా ప్రణాళిక రూపొందించాలని కోరారు. విశాఖపట్నంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని కూడా ఆహ్వానించారు. గత ఏడాది దావోస్‌లో చంద్రబాబుతో జరిగిన చర్చల్లో వచ్చిన ప్రతిపాదనల పురోగతిని ఇరువురు సమీక్షించారు. వెల్‌స్పన్ గ్రూప్ ఇప్పటికే రాష్ట్రంలో చేపట్టిన కార్యకలాపాలను నితిన్ జైన్ వివరించారు. కర్నూలు, కడప జిల్లాల్లో



100 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును సంస్థ నిర్వహిస్తోందన్నారు. కాకినాడశ్రీకాకుళం గ్యాస్ పైప్‌లైన్ కోసం ఏపీజీడీసీకి, రిలయన్స్ కేజీ-డీ6 ప్రాజెక్టుకు పైపులను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని స్పష్టం చేశారు. విశాఖలో గ్రీన్‌ఫీల్డ్ టైర్ల తయారీ యూనిట్ : గోకుల్ ఆగ్రో రిసోర్సెస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కనుభాయ్ జె.ఠక్కర్‌తో భేటీలో నెల్లూరులోని ప్రస్తుత ప్లాంట్ విస్తరణకు ప్రతిపాదన వచ్చింది. పామాయిల్, సోయాబీన్ ఆయిల్ రిఫైనరీలను ఏర్పాటు చేయాలని లోకేశ్ కోరారు. కృష్ణపట్నంలో రోజుకు 1,400 టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన వంటనూనె రిఫైనరీ 2024 నుంచి వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తోందని కనుభాయ్ ఠక్కర్ తెలిపారు. కాండ్ల, కృష్ణపట్నం, హల్దియా, మంగుళూరులో సంస్థకు ప్లాంట్లు ఉన్నాయని దక్షిణాది మార్కెట్ల కోసం మరింత విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. చిరిపాల్ గ్రూప్ ఎండీ బ్రిజ్ మోహన్ చిరిపాల్, గ్రూ సోలార్ సీఈఓ వినయ్ థదానితో జరిగిన సమావేశంలో విశాఖలో గ్రీన్‌ఫీల్డ్ టైర్ల తయారీ యూనిట్‌పై చర్చించారు. మౌలిక వసతులు, రోడ్డు కనెక్టివిటీ, విధానపరమైన మద్దతు వంటి అంశాలను లోకేశ్ వివరించారు. విశాఖలో పారిశ్రామిక ప్రాజెక్టులకు ఉన్న అనుకూలతలను తెలియజేస్తూ పెట్టుబడికి ఆహ్వానించారు. టైర్ల తయారీ యూనిట్‌పై ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని బ్రిజ్ మోహన్ చిరిపాల్ తెలిపారు. 52 దేశాలకుపైగా ఉత్పత్తులు : చిరిపాల్ గ్రూప్ కార్యకలాపాల విస్తృతిని బ్రిజ్ మోహన్ వివరించారు. నందన్ డెనిమ్, విశాల్ ఫ్యాబ్రిక్స్, నందన్ టెర్రీ వంటి వస్త్ర ఉత్పత్తులతో పాటు చిరిపాల్ పాలీఫిల్మ్, గ్రూ సోలార్, రసాయన ఉత్పత్తులను సంస్థ ఎగుమతి చేస్తోందన్నారు. 52కుపైగా దేశాలకు తమ ఉత్పత్తులు చేరుతున్నాయని తెలిపారు. తెలంగాణ, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, జమ్మూ-కశ్మీర్‌లో ఇప్పటికే తయారీ యూనిట్లు ఉన్నాయని వెల్లడించారు.

కేసీఆర్ భూములపై విచారణకు ప్రత్యేక కమిటీ - 16 అంశాలతో జాబితా

మొదటి పేజి తరువాయి

ఆయా గ్రామాల్లోని భూముల వివరాలను విచారణ అంశాల్లో చేర్చింది. వీరి ఆధీనంలోని భూముల్లో ప్రభుత్వ భూములు ఏ మేరకు ఉన్నాయి. వీటితో పాటు ఎసైన్డ్ , ఇతర భూముల అక్రమణలు, కొనుగోళ్లు జరిగాయన్న ఆరోపణల నిగ్గు తేల్చాలని విచారణ కమిటీకి నిర్దేశిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఉత్తర్వులు జారీచేశారు.

సంబంధిత జిల్లాల్లో క్షేత్రస్థాయి విచారణ

సంబంధిత జీవోను బుధవారం జారీ చేసినప్పటికీ ఇది గురువారం వెలుగులోకి వచ్చింది. సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ ఎ.శ్రీదేవసేనను కమిటీ చైర్ పర్సన్ గా నియమించారు. స్టాంపులు-రిజిస్ట్రేషన్లు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతోపాటు ఆయా భూములున్న జిల్లాలకు చెందిన కలెక్టర్ లు సభ్యులుగా ఉంటారు. తుది నివేదిక ఇచ్చేలోగా అంశాల తీవ్రతను అనుసరించి మధ్యంతర నివేదికలను సమర్పించాలంటూ ప్రభుత్వం ఆదేశించింది. రంగారెడ్డి, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాల్లో క్షేత్రస్థాయి విచారణను ఈ కమిటీ చేపట్టనుంది.

విచారణ అంశాలు ఇవే

మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ఆయన కుటుంబ సభ్యులు, భాగస్వాములకు సంబంధించి సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని ఎర్రవల్లి, మర్కూక్ , శివారు వెంకటాపూర్ లోని భూములు. మాజీ మంత్రి హరీశ్ రావు, అతని కుటుంబ సభ్యులు, ఇతర భాగస్వాములకు సంబంధించి సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామంచ గ్రామంలోని రంగనాయకసాగర్ జలాశయానికి సంబంధించిన భూములు, ఇతర అంశాలు, రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్ నగర్ గ్రామ పరిధిలోని భూములు. ఎం.హనుమంతరావు, 271 సర్వే నంబరులో కొనుగోలు చేసిన ఎసైన్డ్ భూములు - సిద్దిపేట జిల్లా, కొండపాక మండలం వెలికట్ట గ్రామం. మల్లన్నసాగర్ నిర్మాణంలో భాగంగా సిద్దిపేట జిల్లాలో చేపట్టిన భూ సేకరణలో రోపణలపై మాజీ ఎమ్మెల్యే ఎస్.రామలింగారెడ్డి ఇచ్చిన పిర్యాదుతో విచారించనున్నారు. తొగుట మండలంలోని పల్లెపహాడ్ , తుక్కాపూర్ , ఏటిగడ్డ కిష్టాపూర్ , రాంపూర్ భూ సేకరణ జరిగిన ప్రాంతాల్లో విచారణ. మాజీ మంత్రి కేటీఆర్ , అతని కుటుంబసభ్యులు, భాగస్వాములు, శతభిష అగ్రో, ఇతర సంస్థలు, ఆయన వ్యక్తిగతంగా కొనుగోలు చేసిన రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం, జన్వాడ ప్రాంతాల్లో భూములు. మాజీ మంత్రి జి. జగదీశ్వర్ రెడ్డి, కుటుంబసభ్యులు, భాగస్వాములు - రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం మద్దూరు. మాజీ ఎమ్మెల్యే పీ.రోహిత్ రెడ్డి, ఎసైన్డ్ భూముల కొనుగోళ్లు, అక్రమణలు - రంగారెడ్డి జిల్లా, మొయినాబాద్ మండలం, అజీజ్ నగర్ గ్రామం. మాజీ మంత్రి గంగుల కమలాకర్ - ఇతరులు, ప్రభుత్వ భూముల అక్రమ కొనుగోలు, ఆక్రమణలకు సంబంధించిన ఆరోపణలు - రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండలం బహదూర్ గూడ. ఇదే జిల్లా గండిపేట మండలం వట్టినాగుల పల్లిలోని శంకర హిల్స్ లో అక్రమ కొనుగోళ్ల ఆరోపణలపైనా. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఇతరులకు సంబంధించి భూదాన్ భూములు అక్రమ కొనుగోళ్ల ఆరోపణలు - రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం,



వట్టినాగులపల్లి. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం తిమ్మాపూర్ లో జరిగిన భూదాన్ భూముల కొనుగోళ్లు. మాజీ ఎమ్మెల్సీ ఎల్విన్ స్టీఫెన్ సన్ , లీజు భూముల క్రమబద్ధీకరణ - హైదరాబాద్ జిల్లా సికింద్రాబాద్ మండలం జీరా భూములు. ధరణి పోర్టల్ మాడ్యూళ్ల దుర్వినియోగంపై రాజ్ హైటెక్ ఫామ్స్ ప్రైవేట్ లిమిటెడ్ , రాజ్ పౌల్ట్రీ.ప్లాంటేషన్ , అగ్రికల్చర్ ఫామ్స్ , మనవిహా బ్రీడర్స్ ఎల్ ఎల్ పీ. (ఎం.హనుమంతరావు, ఎం.సుమన్ , టీ.మహేశ్ రావు, భాగస్వాములు) - మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండలం గండీడ్ . ప్రభుత్వ భూములు, ఎసైన్డ్ భూముల కొనుగోళ్లు తదితర అంశాలకు సంబంధించి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తంగళ్లపల్లి, సిరిసిల్ల తదితర మండలాల్లోని సర్దార్ పూర్, లక్ష్మీపూర్ , తంగళ్లపల్లి గ్రామాల్లో విచారణ నిర్వహించనున్నారు. మధ్య మానేరు జలాశయం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో అక్రమంగా పరిహారం పొందారన్న ఆరోపణలపై జోగినపల్లి రవీందర్ రావు. జె, సౌమ్యలకు సంబంధించి - రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి, ఇతర మండలాలు, జలాశయం భూ సేకరణ చేపట్టిన మన్వాడ తదితర గ్రామాల్లో విచారణ చేయనున్నారు.

బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్‌కు నిద్ర పట్టనివ్వడం లేదు: అమిత్ షా

మొదటి పేజి తరువాయి

అమిత్ షా చెప్పారు. 80దేశాలకు మన రక్షణ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నట్లు తెలిపారు. అమేఠీలో తయారైన ఏకే-203 అసాల్ట్ రైఫిల్స్ ఉగ్రవాదుల భరతం పడుతున్నాయని అన్నారు. "దేశవ్యాప్తంగా రక్షణ ఉత్పత్తుల అభివృద్ధి జరిగింది. మన రక్షణ ఉత్పత్తి రూ.1,78,000 కోట్లను దాటింది. 2013-14తో పోలిస్తే రక్షణ ఉత్పత్తుల ఎగుమతుల్లో 56రెట్లు వృద్ధి సాధించాం. 80 దేశాలకు దేశ రక్షణ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి. యూపీలో తయారైన బ్రహ్మోస్ పాకిస్థాన్ నిద్రను దూరం చేస్తోంది. ఇది మార్పుకు అతిపెద్ద సంకేతం. అమేఠీలో తయారైన ఏకే-203 అసాల్ట్ రైఫిల్ మావోయిస్టులు, ఉగ్రవాదులకు నిద్రను దూరం చేసింది." -అమిత్ షా,కేంద్ర హోంశాఖ మంత్రి

మోదీ విధానాల వల్లే ఈ మార్పు!

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో ఉన్న రాజకీయ స్థిరత్వాన్ని అమిత్ షా కొనియాడారు. వరుసగా మూడు పర్యాయాలు ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న మోదీ, విధానాలను రూపొందించడమే కాకుండా వాటిని క్షేత్రస్థాయిలో అమలు అయ్యేలా చూశారని చెప్పారు. అందువల్లే భారత్ గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారిందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నప్పటికీ, భారత్ తన వృద్ధి రేటును నిలబెట్టుకోవడమే కాకుండా దానిని మరింత వేగవంతం చేసిందని షా అన్నారు. 2047ఆగస్టు 15 నాటికి భారత్ అన్ని రంగాల్లో ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలుస్తుందన్న మోదీ సంకల్పం నిజమౌతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

'యోగి ప్రభుత్వ హయాంలో మాఫియాను తుదిముట్టించాం'

ఉత్తర్ ప్రదేశ్ లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత మాఫియాపై ఉక్కుపాదం మోపిందని అమిత్ షా ఉద్ఘాటించారు. మాఫియా శక్తులను తుదిచిపెట్టడానికి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుందని నొక్కి చెప్పారు. ఆపై, రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. 2017లో బీజేపీ అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ఆయన గుర్తు చేసుకున్నారు. "2013లో ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రానికి పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడానికి ఒక సదస్సును నిర్వహించింది. అయితే, లఖ్ నవూలోని శాంతిభద్రతల పరిస్థితి కారణంగా ఆ కార్యక్రమాన్ని దిల్లీలో నిర్వహించాల్సి వచ్చింది. ఎందుకంటే, లఖ్ నవూలో నెలకొన్న భయాందోళన పరిస్థితుల కారణంగా ఏ పెట్టుబడి దారుడు అక్కడికి రావడానికి సిద్ధంగా లేరని అప్పటి యూపీ అధికారులే స్వయంగా మీడియాతో చెప్పారు. అయితే, అప్పటి పరిస్థితులను ప్రస్తుత పరిస్థితులతో పోల్చి చూస్తే ఎంతో మార్పు ఉంది. ప్రస్తుతం రాష్ట్రం భయ రహితంగా, పెట్టుబడులకు కేంద్రంగా, జాతీయ వృద్ధికి చోదక శక్తిగా మారిందని, ఆ ఘనత డబుల్ ఇంజిన్ సర్కార్‌దే. ఈ సానుకూల మార్పు వల్లే యూపీ ఇప్పుడు 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే ప్రతిష్ఠాత్మక లక్ష్యాన్ని నిర్దేశించుకోగలిగింది."

- అమిత్ షా, కేంద్ర హోంమంత్రి ఒకప్పుడు ఉత్తర్‌ప్రదేశ్‌ను పాలించిన సమాజ్‌వాదీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీల పాలనకు, ప్రస్తుత పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని అమిత్ షా ఎత్తి చూపారు. "ఒకప్పుడు ఇక్కడ ఎస్పీ, బీఎస్పీ పాలనలో ఒక 'క్రైమ్ ఇండస్ట్రీ' వర్ధిల్లేది. కానీ, 10 సంవత్సరాల తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. వారి హయాంలో నెలకొన్న గూండాయిజాన్ని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా తుడిచిపెట్టింది. అక్రమ పిస్టల్ తయారైన స్థానంలో, డిఫెన్స్ కారిడార్‌ను ఏర్పాటు చేశారు. వాహనాల చోరీ జరిగిన ప్రాంతంలో వాహన తయారీ వచ్చింది. అలాగే, చైన్ స్నాచింగ్ జరిగిన చోట మెడికల్ డివైజ్ పార్కు వస్తోంది" అని అమిత్ షా పేర్కొన్నారు.

మేక్ ఇన్ ఇండియాతో మార్పు స్పష్టంగా ఉంది'- ప్రధాని మోదీ పోస్ట్- కాంగ్రెస్ పార్టీ కౌంటర్

మొదటి పేజి తరువాయి

పెట్టుబడులను ఆకర్షించడం, తయారీని పెంచడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, మౌలిక వసతులను బలోపేతం చేయడం ఆ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలు. "భారత్‌లో మరింత తయారీ. భారత్‌లో మరింత పెట్టుబడి. భారత్ నుంచి మరింత ఎగుమతులు. వివిధ రంగాల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది" అని మోదీ పోస్టులో చెప్పారు. దేశం అభివృద్ధి చెందేందుకు అవసరమైన మౌలిక వసతులు, వ్యాపార అవకాశాలు, ఆవిష్కరణలను మేక్ ఇన్ ఇండియా ప్రోత్సహిస్తోందని చెప్పారు.

కాంగ్రెస్ ఏమంటోంది?

అయిత

పెదవీడు ప్రభుత్వ భూముల పరిరక్షణకు న్యాయపోరాటం

సుమారు 200 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని ఆరోపణ

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ భవనాల కోసం భూమిని వినియోగించాలి: షేక్ కరీం

(మఠంపల్లి మండలం) సెప్టెంబర్ 25, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :
పెదవీడు రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 540లో, హుజూర్‌నగర్--మఠంపల్లి ప్రధాన రహదారి పక్కన అమరేశ్వరి సిమెంట్ పరిసరాల్లో ఉన్న ప్రభుత్వ భూమిపై వివాదం నెలకొంది. ఈ భూమిని కొంతమంది దళారులు ఆక్రమించుకుని తప్పుడు పత్రాలు సృష్టించి వినియోగించుకుంటున్నారని పెదవీడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ కరీం ఆరోపించారు. కామాక్షి సిమెంట్ యాజమాన్యం పేద రైతుల నుంచి భూమిని కొనుగోలు చేసి లీజు కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ ప్రభుత్వం లీజు ఇవ్వకుండా భూమిని తన ఆధీనంలోకి తీసుకుందని, అనంతరం కొంతమంది ఆ భూమిని ఆక్రమించుకున్నారని తెలిపారు. ఈ వ్యవహారంపై గత ఎనిమిదేళ్లుగా చట్టపరమైన పోరాటం కొనసాగిస్తున్నామని, భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని పెదవీడు ఉమ్మడి పంచాయతీ పరిధిలోని నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కుటుంబాలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించడంతో పాటు ప్రభుత్వ భవనాల నిర్మాణానికి వినియోగించాలని పలుమార్లు కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్ అధికారులకు విజ్ఞప్తి చేసినట్లు షేక్ కరీం తెలిపారు. సుమారు 200 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని ఆరోపిస్తూ, భూమికి సంబంధించిన తప్పుడు పత్రాలు చూపించి కోర్టులకు తప్పుడు సమాచారం ఇచ్చినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. హుజూర్‌నగర్--మఠంపల్లి ప్రధాన



రహదారి పక్కనే ఉన్న విలువైన ప్రభుత్వ భూమిని కాపాడి పెదవీడు గ్రామ నిరుపేదలకు ఉపయోగపడేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని షేక్ కరీం డిమాండ్ చేశారు.



చామలేడులో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

- సన్నాయి మేళం, భజనలతో ఘనంగా శోభయాత్ర

గుర్రంపోడు, సెప్టెంబర్ 25, ప్రజా న్యూస్ రిపోర్టర్
గుర్రంపోడు మండల పరిధిలోని చామలేడు గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు, విగ్రహ నిమజ్జన శోభయాత్ర అత్యంత భక్తిశ్రద్ధలు, వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీ శ్రీ ఉమామహేశ్వర దేవాలయం వేదికగా గత తొమ్మిది రోజులుగా జరిగిన ఈ వేడుకలు భక్తుల కోలాహలం నడుమ ఘనంగా ముగిశాయి.ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు కొప్పోజు నాగరాజు నేతృత్వంలో విఘ్నేశ్వరునికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, హోమాలు, విశేష అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ వేడుకల్లోని ప్రత్యేకత ఏమిటంటే.. గత మూడు సంవత్సరాలుగా ఇక్కడ సన్నాయి మేళం తోటి, ఎంతో భక్తి శ్రద్ధలతో భజన కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా సన్నాయి వాయిద్యాల నడుమ భక్తుల భజన కీర్తనలు, కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.నవరాత్రి వేడుకల ముగింపు సందర్భంగా నిర్వహించిన వినాయక ఉత్సవ విగ్రహ శోభయాత్ర (ఊరేగింపు) గ్రామంలో కన్నులపండువగా సాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు మరియు పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంగళవాయిద్యాలు, మహిళల కోలాటాలు, యువత నృత్యాల నడుమ శోభయాత్ర వైభవంగా సాగింది. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రెండు రోజుల పర్యటన

-రేషన్ కార్డుల పంపిణీ నుంచి పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల వరకు వరుస కార్యక్రమాలు

(హుజూర్‌నగర్ మండలం) సెప్టెంబర్ 25, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహార, పౌర సరఫరాల శాఖల మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి సెప్టెంబర్ 27, 28 తేదీల్లో సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో పర్యటించనున్నారు. సెప్టెంబర్ 27న హైదరాబాద్ బంజారాహిల్స్ నుంచి బయలుదేరి ఉదయం 10.30 గంటలకు నేరేడుచర్లకు చేరుకుని రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం పాలకీడు మండలం ముసియొద్దు సింగారం నుంచి రోళ్లవారిగూడెం వరకు రూ.1.80 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం హుజూర్‌నగర్ చేరుకుని పట్టణం, మండలం, మఠంపల్లి మండల లబ్ధిదారులకు రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తారు. అనంతరం మేళ్లచెరువు మండలం కందిబండలో రూ.2.80 కోట్లతో నిర్మించిన వంతెనను ప్రారంభించడంతో పాటు కప్పలకుంట తండాలో రూ.30 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ, స్వయం సహాయక సంఘ భవనాలు, వెల్లటూరు పునరావాస కాలనీలో రూ.10 లక్షలతో నిర్మించిన భవనం, వేపల మాధవరం వద్ద రూ.10 లక్షలతో నిర్మించిన భవనాన్ని ప్రారంభిస్తారు. మేళ్లచెరువులో ఎన్ఎస్పీ కాలువపై రూ.3 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన మూడు వంతెనలను ప్రారంభించి, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేస్తారు. అనంతరం చింతలపాలెం మండలం కొత్తగూడెం, గాంధీనగర్ తండాల్లో రూ.20 లక్షల చొప్పున నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించి రాత్రి హుజూర్‌నగర్‌లో బస చేస్తారు. సెప్టెంబర్ 28న గరిడేపల్లి మండలం కొండాయిగూడెం, రెగులగడ్డ తండాల్లో స్వయం సహాయక సంఘ,



గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించిన అనంతరం మిర్యాలగూడకు వెళ్లి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సూర్యాపేట చేరుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమంలో పాల్గొని హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు.

శ్రీ విజ్ఞాన్ కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు కంది సర్పంచ్ శ్రీరామ్ చర్యలు చేపట్టారు.

-కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి...

సమస్య ఉన్న ప్రాంతాల్లో అవసరమైన మరమ్మతులు చేయించి పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించారు.

(సంగారెడ్డి మండలం) ప్రజా న్యూస్ నెట్వర్క్ సెప్టెంబర్ 25
డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపశమనం కలిగేలా పనులు చేపట్టారు.
అలాగే సీ.సీ రోడ్డు కు నిధులు వెచ్చించిన కూడా సి.సి రోడ్డు వెయ్యకపోవడం బాధాకరమని మీడియాతో తెలిపారు.కాలనీలో పారిశుద్ధ్యం,డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు మరిన్ని చర్యలు తీసుకుంటామని కంది సర్పంచ్ శ్రీరామ్ తెలిపారు.అలాగే సంగారెడ్డి జిల్లా కంది గ్రామ పంచాయతీ పరిధిలో ఎటువంటి అభివృద్ధి కోసం ముందు ఉంటానని మీడియాతో తెలిపారు.డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపశమనం కలిగేలా పనులు చేపట్టారు.అలాగే సీ.సీ రోడ్డు కు నిధులు వెచ్చించిన కూడా సి.సి రోడ్డు వెయ్యకపోవడం బాధాకరమని మీడియాతో తెలిపారు.కాలనీలో పారిశుద్ధ్యం,డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు మరిన్ని చర్యలు తీసుకుంటామని కంది సర్పంచ్ శ్రీరామ్ తెలిపారు.అలాగే సంగారెడ్డి జిల్లా కంది గ్రామ పంచాయతీ పరిధిలో ఎటువంటి అభివృద్ధి కోసం ముందు ఉంటానని మీడియాతో తెలిపారు.



భక్తి పోటీ - లడ్డుని సొంతం చేసుకున్న దోటి రవి-జ్యోతి దంపతులు

(గుర్రంపోడు, సెప్టెంబర్ 25, ప్రజా న్యూస్ రిపోర్టర్ దోటి. శ్రీను)
గుర్రంపోడు మండలం చామలేడు గ్రామంలోని శ్రీ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. తొమ్మిది రోజుల పాటు భక్తుల పూజలందుకున్న వినాయకుడి లడ్డు వేలం పాటను గ్రామస్తుల మధ్య ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ పోటీ వేలంలో గ్రామానికి చెందిన దోటి రవి – జ్యోతి దంపతులు అత్యధికంగా రూ. 50,116 (యాభై వేల నూట పదహారు రూపాయలు) పలికి స్వామివారి లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు.దేవాలయ అర్చకులు కొప్పోజు నాగరాజు నేతృత్వంలో గత తొమ్మిది రోజులుగా ఈ లడ్డుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లడ్డును దక్కించుకున్న అనంతరం దోటి రవి-జ్యోతి దంపతులు తమ కూతురు చరణ్య, కుమారుడు నయాన్, తల్లి రాములమ్మ కీ "సే కుటుంబ తండ్రి నర్సింహ సభ్యులతో కలిసి స్వామివారిని



దర్శించుకుని విఘ్నేశ్వరుడి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా దోటి రవి మాట్లాడుతూ.. నవరాత్రుల మహోత్సవాల్లో భాగమైన వినాయకుడి లడ్డు ప్రసాదం తమకు దక్కడం పూర్వజన్మ సుకృతమని, స్వామివారి ఆశీస్సులతో తమ కుటుంబంతో పాటు గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని తాము ప్రార్థించినట్లు హర్షం వ్యక్తం చేశారు.

వైభవంగా రాంమందిర్ వినాయక నిమజ్జనం

-నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

(సదాశివపేట మండలం)సెప్టెంబర్ 25, ప్రజా న్యూస్ నెట్‌వర్క్ :సదాశివపేట పట్టణంలోని రాంమందిర్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ నిమజ్జనం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి నిమజ్జన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, సమాజంలో శాంతి, సోదరభావం మరింత బలపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.



శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో అనంత చతుర్దశి సందర్భంగా వివిధ రకాల పలముల పుష్ప విశేష వర్ణంతో దర్శనమిస్తున్న సిద్ధి గణపతి



(సంగారెడ్డి మండలం) ప్రజా న్యూస్ నెట్వర్క్ సెప్టెంబర్ 25
ఇస్నాపూర్ మున్సిపాలిటీ రుద్రారం శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాలు నవరాత్రుల సందర్భంగా నేడు 12వ రోజు వివిధ రకాల పలముల పుష్ప అలంకరణ విశేష వర్ణంతో ప్రత్యేక దర్శనమిస్తున్న సిద్ధి గణపతి ఉదయం పంచామృత అభిషేకం హోమము పూర్ణవతి జాతర కార్యక్రమశీలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని సిద్ధి గణనాథుని దర్శించుకున్నారు అనంతరం అన్నదానంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు
ఆలయ ప్రాంగణంలో వివిధ సంస్కృతి సాంప్రదాయ కార్యక్రమాలు కూచిపూడి నాట్యం కళాకారులతో ప్రదర్శన కార్యక్రమం నిర్వహించిన ఆలయ ఈవో లావణ్య.ఈ కార్యక్రమంలో ఈఓ లావణ్య జూనియర్ అసిస్టెంట్ ఈశ్వర్,ఆలయ సిబ్బంది, అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు లక్ష్మారెడ్డి, కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు,భక్తులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు



61, 62, 63 వార్డుల్లో లబ్ధిదారులకు శాశ్వత రిజిస్ట్రేషన్ ఆస్తి పత్రాలు అందజేసిన ప్రభుత్వ విప్ గణబాబు...

విశాఖపట్నం, సెప్టెంబర్ 25 : ప్రజా న్యూస్ నెట్వర్క్, విశాఖపట్నం స్టాఫ్ రిపోర్టర్, పీ.ఎం.నాయుడు.పేదలకు పట్టాభిషేకం – మీ ఇల్లు మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా, విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 61, 62, 63 వార్డులకు చెందిన లబ్ధిదారులకు శాశ్వత రిజిస్టర్డ్ ఆస్తి పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. 63వ వార్డు క్రాంతినగర్ లో, 62వ వార్డు ఏ.ఎస్.ఆర్ కాలనీ లో, అలాగే 61వ వార్డులోని మరిడిమాంబ కళ్యాణమండపంలో నిర్వహించిన ప్రత్యేక కార్యాలయంలో విశాఖపట్నం పశ్చిమ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) ముఖ్య అతిథిగా పాల్గొని, మొత్తం 616 మంది లబ్ధిదారులకు అధికారిక రిజిస్టర్డ్ ఆస్తి పత్రాలను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ, గతంలో ఇచ్చిన పట్టాల మాదిరిగా కాకుండా, కూటమి ప్రభుత్వం అధికారిక సబ్-రిజిస్ట్రార్ ముద్రతో సంపూర్ణ హక్కులు కల్పిస్తూ రిజిస్టర్డ్ కన్వేయెన్స్ డీడ్స్ అందిస్తోందని తెలిపారు. పేద ప్రజలు దశాబ్దాలుగా నివాసముంటున్న స్థలాలపై చట్టబద్ధమైన యాజమాన్య హక్కులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ పత్రాల ద్వారా బ్యాంకుల నుంచి సులభంగా రుణాలు పొంది పిల్లల ఉన్నత చదువులకు, కుటుంబ ఆర్థిక పురోగతికి వినియోగించుకోవచ్చని, ఈ ఆస్తులు భావితరాలకు పటిష్టమైన ఆర్థిక భరోసాగా నిలుస్తాయని వివరించారు.
?ఈ కార్యక్రమంలో ములగాడ తాసిల్దార్ రామలక్ష్మి, రెవెన్యూ అధికారులు, స్థానిక వార్డుల ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు..



గురువులకు ఘన గౌరవం.. ఉపాధ్యాయుల సేవలకు ఘన సత్కారం

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న గురువులకు ఘనమైన అభినందన

గురుపూజోత్సవ వేదికపై ఉపాధ్యాయుల సేవలకు గుర్తింపు.. బంధుమిత్రుల సమక్షంలో ఆత్మీయ సన్మానం

(హుజూర్‌నగర్ మండలం) సెప్టెంబర్ 25, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :హుజూర్‌నగర్‌లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గురుపూజోత్సవ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల జీవితాలకు దిశానిర్దేశం చేస్తూ, విద్యాబోధనలో అంకితభావంతో సేవలందిస్తున్న ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. జిల్లా స్థాయిలో నాగమణి, సీతారాములు, పురుషోత్తమరావును, మండల స్థాయిలో వి. శ్రీనివాస్ (ఎస్ఏ--సోషల్), వి. రామకృష్ణ (ఎస్ఏ), ఎస్. కమలమ్మ (ఎస్ఏ--తెలుగు), వి. రామతారక (ఎల్ఎఫ్ఎల్), ఎస్. శ్రీనివాస్ కుమార్ (ఎస్‌జీటీ), వి. రాణి (ఎస్‌జీటీ), బి. చందు (ఎస్‌జీటీ)లను ఘనంగా సత్కరించారు.

గురువుల సేవలకు వేదికపై ప్రత్యేక గుర్తింపు :

విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలు బోధించడమే కాకుండా వారి వ్యక్తిత్వ వికాసానికి, భవిష్యత్తు నిర్మాణానికి ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఉత్తమ సేవలందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించడం ద్వారా వారి సేవలకు తగిన గౌరవం దక్కిందని నిర్వాహకులు తెలిపారు.

బంధుమిత్రుల సమక్షంలో ఆత్మీయ సన్మానం :

సన్మానం పొందిన ఉపాధ్యాయుల బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు కార్యక్రమానికి హాజరై ఉపాధ్యాయులను అభినందించారు. దీంతో కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది.

ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయుల భారీ హాజరు :

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొంతకాని శ్రీనివాస్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దేశ్‌ముఖ్ అరుణ, ఎంఈఓ సైదానాయక్, ఎంపీడీవో సుమంత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పెనుగొండ శ్రీనివాస్, మహమ్మద్ జానీతో పాటు వివిధ పాఠశాలల



ప్రధానోపాధ్యాయులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

తుని నుంచి రాజమండ్రికి రెండు ఆర్టీసీ బస్సులు

పిఠాపురం, సామర్లకోట, పెద్దాపురం, రంగంపేట మీదుగా రాకపోకలు..

శనివారం నుంచి ప్రారంభం



తుని, సెప్టెంబర్ 25 ప్రజా న్యూస్ నెట్వర్క్: తుని నుంచి రాజమండ్రికి పిఠాపురం, సామర్లకోట, పెద్దాపురం, రంగంపేట మీదుగా రెండు ఆర్టీసీ బస్ సర్వీసులను శనివారం నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రభుత్వ విప్, తుని ఎమ్మెల్యే యనమల దివ్య తెలిపారు.తుని నుంచి సామర్లకోట, పెద్దాపురం, రంగంపేట తదితర ప్రాంతాలకు నేరుగా వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ప్రయాణికులు యనమల దివ్య దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె ఆదేశాల మేరకు తుని ఆర్టీసీ డిపో నుంచి రెండు సర్వీసులను నడిపేందుకు ఆర్టీసీ అధికారుల ఆమోదం లభించింది. మొదటి బస్సు ప్రతిరోజూ ఉదయం 5.30 గంటలకు తునిలో బయలుదేరి సామర్లకోట, పెద్దాపురం మీదుగా ఉదయం 9 గంటలకు రాజమండ్రి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రాజమండ్రిలో ఉదయం 9.30 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం ఒంటి గంటకు తునికి చేరుతుంది. రెండో సర్వీస్ మధ్యాహ్నం 2 గంటలకు తునిలో బయలుదేరి సాయంత్రం 5.30 గంటలకు రాజమండ్రి చేరుకుంటుంది. అదే బస్సు తిరుగు ప్రయాణంలో సాయంత్రం 6 గంటలకు రాజమండ్రిలో బయలుదేరి రాత్రి 9.30 గంటలకు తునికి చేరుతుంది. ఈ రెండు బస్ సర్వీసులు శనివారం నుంచి ప్రారంభమవుతాయని యనమల దివ్య తెలిపారు. ప్రయాణికులకు సౌకర్యవంతమైన, సురక్షిత ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. కొత్త బస్ సర్వీసులను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

- ఎంఎల్ నారాయణ-సిపిఐ కార్యకర్తలకు దిశానిర్దేశం -పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు రావాలి

కనిగిరి :: సెప్టెంబర్ 25

స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఐ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని మార్కాపురం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం కనిగిరి నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో నియోజకవర్గ సిపిఐ సమితి సమావేశం ఎస్‌కేవై పెద్ద మస్తాన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పాలనలో ఎన్నికల వ్యవస్థపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని విమర్శించారు. ఓట్ల తొలగింపులు, ఈవీఎంల దుర్వినియోగం వంటి అంశాలపై ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం స్వతంత్రంగా పనిచేయాల్సిన అవసరం ఉందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని అన్నారు.

రాష్ట్ర పరిస్థితులపై స్పందిస్తూ, ఎల్‌నీనో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా అనేక మండలాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. మార్కాపురం జిల్లాలోని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న భూదొంగలపై చర్యలు తీసుకుని, ఆ భూములను పేదలకు పంపిణీ చేయాలని కోరారు. అలాగే అర్హులైన వారందరికీ పెన్షన్లు అందించాలని, ఇల్లు లేని పేదలకు గృహాలు మంజూరు చేయాలని అన్నారు.

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ ఆసిన్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు



చురుకుగా పాల్గొని పోటీ చేయాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పోతుల ప్రభాకర్, మండల కార్యదర్శులు గులాం హుస్సేన్, మస్తాన్రావు, వజ్రాల సుబ్బారావు, పండితి మోహన్, పాలపర్తి మస్తాన్, రాగిపాటి సూరిబాబు, మీరావలి, బాలకోటయ్య, గొర్రెముచ్చు తిరుపాలు, వెలుగొండయ్య, షరీఫ్, అమరుల్లా, ఎస్.డి. మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు: మంత్రి ఉత్తమ్

పేదలు, మధ్యతరగతి కుటుంబాల సమస్యలను గత ప్రభుత్వం పట్టించుకోలేదు

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 16.32 లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశాం: ఉత్తమ్

(సూర్యాపేట జిల్లా)సెప్టెంబర్ 25, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి : పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని రాష్ట్ర నీటిపారుదల, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. కొత్తగా కుటుంబాలు ఏర్పడినా, కుటుంబ సభ్యుల సంఖ్య పెరిగినా, అర్హులైన లక్షలాది మంది దరఖాస్తులు చేసుకున్నా గత ప్రభుత్వం రేషన్ కార్డుల విషయంలో వారి సమస్యలను పట్టించుకోలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆహార భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేశామని తెలిపారు.



2025 జనవరి 1 నాటికి రాష్ట్రంలో 89,95,282 రేషన్ కార్డులు ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 16,32,810 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి మరో 61,09,544 మందికి ఆహార భద్రత కల్పించామని వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 1,06,28,092 రేషన్ కార్డులు ఉండగా, వాటి ద్వారా 3,42,57,109 మంది ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. ప్రతి అర్హ కుటుంబానికీ రేషన్ కార్డు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు

నూతన జెడ్పీ కార్యాలయంతో మార్కాపురం జిల్లా అభివృద్ధికి కొత్త ఊపిరి

వేములకోటలో వైభవంగా ప్రారంభోత్సవం.. ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ విజయసునీత

మార్కాపురం:

మార్కాపురం జిల్లా సమగ్ర అభివృద్ధి, పరిపాలనా సౌలభ్యం మరియు ప్రజలకు పాలనా సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో వేములకోట గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా ప్రజా పరిషత్ (జెడ్పీ) కార్యాలయం శుక్రవారం వైభవంగా ప్రారంభమైంది. శుభ ముహూర్తమైన మధ్యాహ్నం 12:15 గంటలకు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఎం. విజయసునీత నూతన జెడ్పీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

అనంతరం కార్యాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నూతన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ప్రత్యేకాధికారిగా జిల్లా కలెక్టర్ ఎం. విజయసునీత అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొని కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఎం. విజయసునీత మాట్లాడుతూ నూతన జెడ్పీ కార్యాలయం ద్వారా మార్కాపురం జిల్లా ప్రజలకు పాలనా సేవలు మరింత చేరువ కానున్నాయని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తారని పేర్కొన్నారు. ప్రజలకు మరింత వేగవంతమైన, పారదర్శకమైన పాలన అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.జిల్లా అభివృద్ధి కార్యక్రమాల అమలు, గ్రామీణ ప్రాంతాల అవసరాలపై సమన్వయం పెంచడం, ప్రజా సమస్యల పరిష్కారానికి పరిపాలనా



వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో నూతన జెడ్పీ కార్యాలయం కీలకంగా మారనుందని అధికారులు పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆయేషా బేగం ఆధ్వర్యంలో 21 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్

-అక్టోబర్ 5న కలెక్టరేట్‌లో లాటరీ ద్వారా ఎంపిక

మార్కాపురం:మార్కాపురం జిల్లాలో 21 మద్యం దుకాణాల లైసెన్సుల కోసం ప్రకాశం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషా బేగం నోటిఫికేషన్ జారీ చేశారు. ఒక్కో మద్యం దుకాణానికి దరఖాస్తు రుసుముగా రూ.3 లక్షల నాన్-రిఫండబుల్ ఫీజును నిర్ణయించారు.ఆసక్తి ఉన్న అర్హులైన అభ్యర్థులు అక్టోబర్ 1 అర్ధరాత్రి 12 గంటల్లోపు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అక్టోబర్ 3న అధికారులు దరఖాస్తులను పరిశీలించి అర్హత కలిగిన దరఖాస్తులను ఖరారు చేయనున్నారు.అక్టోబర్ 5న మార్కాపురం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ నిర్వహించి మద్యం దుకాణాలను ఎంపిక చేయనున్నారు.గిద్దలూరులో 4, కనిగిరి రూరల్‌లో 2, వెలిగండ్లలో 2, అర్ధవీడులో 2 దుకాణాలకు నోటిఫికేషన్ జారీ కాగా, మిగిలిన మండలాల్లో ఒక్కో దుకాణానికి నోటిఫికేషన్ ఇచ్చారు. నిర్దిష్ట గడువులోగా అర్హులైన వారు దరఖాస్తులు సమర్పించాలని ఎక్సైజ్ అధికారులు సూచించారు.

పట్టణ ఎస్.ఐ దురుసు ప్రవర్తనపై ఎస్పీకి అఖిలపక్ష నేతల ఫిర్యాదు

కలెక్టరేట్ వద్ద జరిగిన ఘటనపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని దగ్గుపాటి సోమయ్య విజ్ఞప్తి

: మార్కాపురం:

మార్కాపురం పట్టణ ఎస్ఐ పి. విశ్వనాథరెడ్డి దురుసు ప్రవర్తనపై అఖిలపక్ష రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాల ప్రతినిధులు జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనాకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం మార్కాపురం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని కలిసి తమ ఫిర్యాదును వివరించారు.

వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు చట్ట ప్రకారం అందాల్సిన పరిహారం కోసం సీపీఎం ఆధ్వర్యంలో పోరాటం కొనసాగించామని నేతలు తెలిపారు. మంత్రి నిమ్మల రామానాయుడు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో శాంతియుత ఆందోళనలకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.ఇటీవల మార్కాపురం కలెక్టరేట్ వద్ద నిర్వహించిన వంటా-వార్పు కార్యక్రమం సందర్భంగా పట్టణ ఎస్ఐ విశ్వనాథరెడ్డి గందరగోళం సృష్టించారని వారు ఆరోపించారు. ప్రజా సమస్యలపై పనిచేస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి దగ్గుపాటి సోమయ్యపై ఎస్ఐ దాడికి పాల్పడ్డారని, పిడిగుద్దులతో దాడి చేసి రోడ్డుపై కొంతదూరం ఈడ్చుకెళ్లారని ఆరోపించారు. అంతేకాకుండా గొంతు నులిమి ఊపిరి ఆడకుండా చేశారని, ఇది హత్యాయత్నంగా భావిస్తున్నామని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు.కలెక్టరేట్ వద్ద జరిగిన ఘటనపై సమగ్రంగా విచారణ జరిపి, ఎస్ఐ పి. విశ్వనాథరెడ్డిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నేతలు ఎస్పీ పంకజ్ కుమార్ మీనాను కోరారు.

ఎస్పీని కలిసిన వారిలో సీపీఐ సీనియర్ నాయకులు అందే నాసరయ్య, సీపీఎం మార్కాపురం జిల్లా కార్యదర్శి దగ్గుపాటి సోమయ్య, ఎంపీజే రాష్ట్ర



అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డీకేఎం రఫీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మ బాలనాగయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి. వందన్ కుమార్, కే. విజయ్ కుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వి. సుదర్శన్, పలువురు ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారిగా గంగాధర్ నియామకం

గంగాధర్ కు ఘన సన్మానం..

వెలిగండ్ల, వెలిగండ్ల మండలంలోని పందువ, మరపగుంట్ల, గోకులం గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి రెడ్డి గారి గంగాధర్ ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ విజయ సునీత ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఈ మూడు పంచాయతీలకు ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహించిన డిప్యూటీ ఎంపీడీవో జనార్దన్ రాజు ఇటీవల పదవి విరమణ చేశారు. ఆయన స్థానంలో ఎంపీడీవో గంగాధర్ ను నియమించ టం జరిగినది ఎంపీడీవో రెడ్డి గారి గంగాధర్ శుక్రవారం గోకులం పంచాయతీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. గోకులం, మరపగుంట్ల, పందువ పంచాయతీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు గోకులం పంచాయతీ గ్రామస్తులతో మాట్లాడుతూ, మీ గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తెలపాలని పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన రెడ్డి గారి గంగాధర్ ను గోకులం నాయకులు గ్రామస్తులు, స్వర్ణ గ్రామ సిబ్బంది అభినందనలు తెలిపి పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రత్యేక అధికారి రెడ్డి గారి గంగాధర్ ను గోకులం తెలుగుదేశం పార్టీ నాయకులు, స్వర్ణ గ్రామ సిబ్బంది తదితరులు కలిసి అభినందనలు తెలిపారు.